



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఫిబ్రవరి 25, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## సూటిగా కేసీఆర్‌ను అడుగుతున్నా మీ ఓట్లెవ్వరికని?

### కరీంనగర్ కాంగ్రెస్ కు కంచుకోట

### కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ సభలో సీఎం రేవంత్

కరీంనగర్ జిల్లా: కరీంనగర్ సభను సక్సెస్ చేసి కరీంనగర్ కాంగ్రెస్ కు కంచుకోట అని నిరూపించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. 'కరీంనగర్ జిల్లాకు దేశంలోనే ప్రత్యేకత ఉంది. ప్రపంచంలోనే మూడో ఆర్థికశక్తిగా ఎదగడానికి ఘనత వహించిన పీవీ ఇక్కడివారు. అలాంటివారెందరికో కరీంనగర్ వేదిక. కరీంనగర్ చైతన్యవంతమైన వేదిక ఆనాడు ఆరు పార్లమెంట్, 42 అసెంబ్లీ స్థానాల్లో కేవలం మంథని, సంగారెడ్డిల్లో మాత్రమే మనకు శాసనసభ్యులుండె. అయినా, జీవన్ రెడ్డిని పట్టభద్రులు గెలిపించారు. కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించాలని బీఆర్ఎస్ కోరుతుంది కదా మరి ఎవరిని వాళ్ళు గెలిపించాలని కోరుతున్నారో సమాధానం చెప్పాలి. సూటిగా కేసీఆర్ ను అడుగుతున్నా మీ ఓట్లెవ్వరికని..?, ఢిల్లీ కాళ్ళ ముందు బీఆర్ఎస్ నాయకులు సాగిలపడ్డారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టలేని బీఅర్ఎస్ ఉప ఎన్నికలు వేస్తే గెలుస్తామంటోంది. మీ నీతేంది, జాతేందని అడుగుతున్నా . ఈ 14 నెలల్లో మేం టీచర్స్ బదిలీలు, గ్రాడ్యుయేట్స్ కు ఉద్యోగాలు కల్పించకపోతే మాకు ఓటు వేయకండని నేనే చెబుతున్నా. పదకొండు వేల మంది ఉపాధ్యాయులకు ఓట్లెయకుంటే మీరు ఓటెయ్యొద్దని చెబుతున్నా . కేసీఆర్ జీతాలు కూడా ఇవ్వకుండా అడుక్కునేలా చేశాడు ఇవాళ మీ జీతాలు సమయానికి వేస్తున్నాం కదా ఆలోచించి ఓటేయండని కోరుతున్నా. ఐటీఐలను టాటాలతో కలిసి ఏటీసీలుగా

(మిగతా 2వ పేజీలో)

# 8 మంది కార్మికులను రక్షిస్తాం

### టన్నెల్‌లో వారు ఇంకా బతికున్నారనే ఆశలు ఉన్నాయి

### కేటీఆర్ విమర్శలు మాని సలహాలు ఇవ్వాలి

### ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నాగర్‌కర్నూల్/ అచ్చంపేట/ చందంపేట: 'ప్రపంచంలో టన్నెళ్లను నిర్మించడంలో నిపుణులైనవారిని పిలిపించి 8 మంది కార్మికులను రక్షిస్తాం. ఉత్తరాఖండ్‌లో 41 మందిని 17 రోజుల్లో బయటికి తీశారు. ఇప్పుడు కూడా అదే తరహాలో కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దేశ, విదేశాల్లో ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు పరిష్కారం చూపిన వారిని ఇక్కడికి రప్పించాం'అని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడికి సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు రాలేదని కేటీఆర్ విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం, మంత్రులు ఇక్కడే ఉన్నారని, సీఎం రావడం వల్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుందనే ఉద్దేశంతోనే రాలేదని అన్నారు. 'కాళేశ్వరం కట్టినప్పుడు ఏడుగురు జలసమాధి అయితే మీరు వెళ్లి చూశారా?'అని

(మిగతా 2వ పేజీలో)



## ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలి: కిషన్‌రెడ్డి



## ఆర్జేడీ పాలనలో జంగిల్‌రాజ్

పశువుల దాణా కూడా దోచుకున్నారు

భాగల్పూర్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజం

పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి విడుదల చేసిన మోదీ

# 'ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ' నగారా

### మార్చి 3న వెలువడనున్న నోటిఫికేషన్

### తెలంగాణ మండలిలో5 స్థానాలకు మార్చి 20న పోలింగ్

### ఏపీలోని 5 స్థానాలకు కూడా అదేరోజు పోలింగ్.. కౌంటింగ్



న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల నగారా మోగింది. ఏపీ, తెలంగాణలో 10 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 29న ఖాళీ అయ్యే ఈ స్థానాలకు గాను మార్చి 3న నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు ఈసీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. అదే నెల 20న ఎన్నికలు జరుగుతాయని పేర్కొంది. అదేరోజు ఓట్ల లెక్కింపు ఉంటుంది. కాగా ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు కూడా ఇదే సమయంలో ఎన్నికలు జరుగుతాయని ఈసీ ప్రకటించింది. మార్చి 24 లోపు ఈ ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తి అవుతుందని తెలిపింది.

#### తెలంగాణలో మండలి ఎన్నికల సందడి

సాక్షి, హైదరాబాద్: శాసనమండలిలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల కోటా స్థానాలకు జరగనున్న ఎన్నికల ప్రచార గడువు మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ముగియనుంది. మరోవైపు శాసనమండలిలో ఎమ్మెల్యేల కోటాలో వచ్చే నెల 29న ఖాళీ అయ్యే ఐదు స్థానాల్లో ఎన్నికకు సంబంధించి సోమవారం షెడ్యూల్ విడుదలైంది. 40 మంది సభ్యులు ఉన్న శాసనమండలిలో 8 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనుండటంతో రాష్ట్రంలో రాజకీయ సందడి జోరందుకుంది. టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ముమ్మర ప్రచారం జరుగుతోంది. మంగళవారం చివరిరోజు కావడంతో పార్టీలు ఆఖరి నిమిషంలో చేయాల్సిన ప్రయత్నాలతో పాటు, పోలింగ్‌కు అవసరమైన సన్నద్ధత, ఓటర్లను ఆకర్షించే ఎత్తుగడలపై దృష్టి పెట్టాయి. ఇక ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయ్యే ఐదు స్థానాల్లో ఎవరికి ఎన్ని సీట్లు దక్కే అవకాశం ఉందనే దానిపై కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం వర్గాలో చర్చ జరుగుతోంది.

#### రిటైరవుతున్నది వీరే..

కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన శాసనమండలి ఎన్నికల షెడ్యూల్ ప్రకారం మార్చి 29న ఎమ్మెల్యే కోటాలో

(మిగతా 2వ పేజీలో)



## ఫైబర్ నెట్ చైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా

### ఆమోదించిన చంద్రబాబు ప్రభుత్వం

ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామం

ఫైబర్ నెట్ వివాదంపై నివేదిక చంద్రబాబు వద్దకు చేరిక

వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నానన్న జీవీ రెడ్డి

టీడీపీ కూడా రాజీనామా

అటు, ఫైబర్ నెట్ ఎండీ దినేశ్ కుమార్ బదిలీ



## చంద్రబాబును చూసి రేవంత్ నేర్చుకోవాలి: కవిత

మిర్చికి అధిక ధర కావాలని
చంద్రబాబు ఢిల్లీలో కొట్లాడుతున్నారన్న కవిత

రేవంత్ రెడ్డి కూడా కనీసం రూ.25 వేల
మద్దతు ధర కోసం డిమాండ్ చేయాలని సూచన

తెలంగాణ ప్రభుత్వం 'పీపీపీ' మోడ్‌లో నడుస్తోందని ఎద్దేవా

# నేటి నుంచి ఎల్ఆర్ఎస్ షురూ

ఆమోదించిన దరఖాస్తులకు ఫీజులు చెల్లించేందుకు అవకాశం


ఏర్పాట్లు పూర్తి చేసిన పురపాలక శాఖ..

రిజిస్ట్రేషన్ శాఖ సర్వర్‌తో ఎల్ఆర్ఎస్ పోర్టల్ అనుసంధానం

25.67 లక్షల దరఖాస్తుల్లో 9.21 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తి

నీటి వనరులకు 200 మీ. లోపు స్థలాలకు నో చాన్స్

పూర్తిస్థాయి విధివిధానాలు నేడు ప్రకటించే అవకాశం




హైదరాబాద్: అక్రమ లే అవుట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియ మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. మంగళవారం నుంచి ఇప్పటికే ఆమోదించిన దరఖాస్తులకు ఫీజులు చెల్లించడం ద్వారా క్రమబద్ధీకరించుకునేందుకు పురపాలక శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ శాఖ పరిధిలో ఉన్న ఎల్ఆర్ఎస్ పోర్టల్‌ను ఫీజు చెల్లింపులకు వీలుగా రిజిస్ట్రేషన్ల శాఖ సర్వర్‌కు అనుసంధానం చేసే ప్రక్రియ దాదాపుగా పూర్తయింది. ఎల్ఆర్ఎస్ ప్రక్రియకు సంబంధించి పూర్తి విధి విధానాలతో కూడిన ప్రభుత్వ ఉత్తర్వులు ఒకటీ, రెండురోజుల్లో విడుదలయ్యే అవకాశం ఉంది. ఆమోదం పొందిన వెంచర్లకు సంబంధించి ప్లాట్ల వారీగా ఫీజులను రిజిస్ట్రేషన్ల శాఖకు

(మిగతా 2వ పేజీలో)

# స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో యూట్యూబ్ ఛానల్ ప్రారంభోత్సవ ప్రత్యేక పూజలు

**సీఈవో బద్దుల శ్రీధర్ యాదవ్, నెట్వర్క్ ఇన్చార్జి గణేష్ సాగర్, రీజినల్ కోఆర్డినేటర్ ఏలే భాస్కర్**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థన్ నారాయణపురం మండల కేంద్రంలోని స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో వార్త మిర్రర్ యూట్యూబ్ ఛానల్ ప్రారంభోత్సవ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో సీఈవో బద్దుల శ్రీధర్ యాదవ్, నెట్వర్క్ ఇంచార్జ్ గోల్లూరి గణేష్ సాగర్, రీజినల్ కోఆర్డినేటర్ ఏలే భాస్కర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఈవో బద్దుల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ మా యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రఖ్యాతిగాంచిన దేవాలయాల చరిత్రను ప్రజలకు తెలియపరుస్తామని, తెలంగాణలోని బిసి కుల వృత్తుల సమస్యలను, ప్రజా సమస్యలను శిథిలావస్థలోకి చేరిన పురాతన కట్టడాలను అభివృద్ధి కొరకై ప్రభుత్వానికి చేరేలా చేస్తామన్నారు.

# కుల మతాలకతీతంగా నాలుగు జిల్లాల నుంచి కదిలి వచ్చే భక్తజనం

**దర్గాలో దట్టి కప్పి పాతాల్ ఇస్తే కోరికలు నెరవేరుతాయి అని బలమైన నమ్మకం.!**

**నారాయణపూర్ నుంచి దర్గాకు ప్రముఖులచే ప్రార్థనలతో ఘనంగా బయలుదేరిన గంధం**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం రాచకొండ ప్రాంతంలోని ప్రకృతి వాతావరణంలో కొండ కోనల మధ్య కొలువైన హజ్రత్ గాలిబ్ షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో కుల మతాలకతీతంగా నాలుగు జిల్లాల నుంచి భక్తులు పాల్గొని, దర్గాలో దట్టి కప్పి పాతాల్ ఇస్తే కోరుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తుల బలమైన నమ్మకం వారం రోజులపాటు జరిగే ఈ ఉర్సు ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్గా కమిటీ వాళ్లు ఏర్పాటు చేస్తారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆరుట్ల, నారాయణపూర్, పోలీసుల కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య నడుస్తుంది. దర్గా అభివృద్ధి కమిటీ చైర్మన్ మహమ్మద్ అక్బర్ మాట్లాడుతూ హైదరాబాద్ దర్గా చుట్టుపక్కల ఉన్న నాలుగు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటున్నారని అన్నారు. దర్గా ప్రాంత అభివృద్ధికి గత ప్రభుత్వంలో నిధులు మంజూరైనాయని కొన్ని కారణాలవల్ల నిలచిపోవడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో దర్గాని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తామని అన్నారు. దర్గా మెట్ల బావిని, దర్గా చుట్టూ ప్రహరీ గోడ, దర్గా పరిసర ప్రాంతాల్లో వీధి స్తంభాలను, రోడ్డు వెడల్పును, మహిళలకు బాత్రూములు వచ్చే ఉర్సు ఉత్సవాల వరకు ఏర్పాటు చేయడమే నా లక్ష్యం అని అన్నారు.





అక్బర్ అలీ ఉర్సు ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు దర్గాలో మొక్కులు తీర్చుకోవడానికి వచ్చే భక్తులను ఫారెస్ట్ అధికారులు గుడారాలు (షెడ్లు) వేయకుండా అడ్డుకోవడం బాధాకరమని అన్నారు దర్గా అభివృద్ధి కోసం మూడు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని మాకు ప్రభుత్వం అందించాలని త్వరలో కోరుతామని అన్నారు.



వ్యాపారవేత్త ఈసా ఖాన్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఈ ఉత్సవంలో నా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాం. నాడు రవాణా సౌకర్యం లేనప్పుడు ప్రజలు పలు జిల్లాల నుంచి తండోపతండాలుగా వచ్చి ఒకటి రెండు రోజులు ఇక్కడే ఉండి తమ ముక్కులను తీర్చుకొని సరదాగా గడిపే వెళ్లే వాళ్ళు మాకు వ్యాపారం బాగా నడిచేది. నేడు రవాణా సౌకర్యం ఏర్పాటుతో ఇక్కడ వసతులు లేక ప్రజలు మొక్కులు తీర్చుకొని తిరిగి వెళ్ళిపోతున్నారు. వ్యాపారం అంతగా లేదు అన్నారు. వారం నుంచి 10 రోజులు జరిగే దర్గా ఉత్సవాల్లో పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు దర్గా పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేసి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించి. ప్రభుత్వ భూముల్లో భక్తులు గుడారాలు (షెడ్లు) వేసుకోవడానికి అవకాశం ప్రభుత్వం కల్పిస్తే.జనం ఇక్కడ ఒకటి రెండు రోజులు ఉండడానికి ఇష్టపడతారు. అప్పుడు వ్యాపారం బలపడుతుందని అన్నారు.

# ఎస్ఎల్బీసీ సొరంగం.. మళ్లీ కూలింది!

**లోకో ట్రైన్ ద్వారా సొరంగం లోపలికి తీసుకెళ్లేందుకు సిద్ధం చేసిన జనరేటర్**

**సొరంగంలో మరో మీటర్ మేర పెరిగిన మట్టి, శిథిలాల ఎత్తు**




శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్బీసీ) ఒకటో సొరంగం పైకప్పు మళ్లీ కూలింది! లోపల పేరుకుపోయిన మట్టి, శిథిలాల ఎత్తు మరో మీటరు మేర పెరిగిపోయింది. దానికితోడు నీటి ఊట ఆగకుండా కొనసాగుతోంది. దీనితో సహాయక చర్యల కొనసాగింపు మరింత కష్టంగా మారింది. సొరంగంలో చిక్కుకుపోయిన వారి కోసం చేపట్టిన ఐదో రెస్క్యూ ప్రయత్నమూ విఫలమైంది. దీనితో బాధితుల కుటుంబాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

**ఒక్కసారిగా కూలిపడటంతో..**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 4.15 లక్షల ఎకరాలకు సాగునీరు, వందలాది ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు సురక్షిత తాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును చేపట్టింది. ఇందులో భాగంగా 43.93 కిలోమీటర్ల పొడవైన భారీ సొరంగాన్ని నిర్మిస్తున్నారు. నాగర్కర్నూల్ జిల్లా దోమలపెంట (ఇన్లెట్) వద్ద నుంచి 13.94 కిలోమీటర్ల లోపలి వరకు తవ్వకం పూర్తయింది. అక్కడ పనులు చేస్తుండగా శనివారం ఉదయం 8.30 గంటలకు సొరంగం పైకప్పు కూలి 8 మంది కార్మికులు/ఉద్యోగులు గల్లంతయ్యారు. వారిని రక్షించడానికి ఆదివారం మధ్యాహ్నం వరకు చేసిన 3 ప్రయత్నాలు కూడా విఫలమయ్యాయి. నాలుగో ప్రయత్నంగా ఆదివారం అర్ధరాత్రి ఒంటి గంటకు సొరంగం లోపలికి వెళ్లిన రెస్క్యూ బృందం సోమవారం ఉదయం 7 గంటల సమయంలో బయటికి వచ్చింది. ఐదో ప్రయత్నంగా సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు మరో రెస్క్యూ బృందం సొరంగంలోకి వెళ్లింది. సొరంగం కూలిన ప్రాంతంలో ఆదివారంతో పోల్చితే సోమవారం నాటికి మట్టి, శిథిలాల ఎత్తు, పరిమాణం గణనీయంగా పెరిగాయి. దీనితో అక్కడే మరోసారి సొరంగం పైకప్పు కూలి ఉంటుందని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులు అంచనాకు వచ్చారు. సొరంగం లోపల 200%-%250 మీటర్ల మేర 15%-%20 అడుగుల ఎత్తులో మట్టి, శిథిలాలు పేరుకుపోయి ఉన్నట్టు చెబుతున్నారు.

**నేడు మరో ప్రత్యేక బృందం**

ప్రస్తుతం జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలతో పాటు ఆర్మీ, నేవీ, సింగరేణి, ఇతర సిబ్బంది మొత్తం కలిపి మొత్తం 584 మంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం తరఫున విపత్తుల నిర్వహణ, ఉపరితల రవాణా శాఖలకు చెందిన నిపుణులతో కూడిన ఒక ప్రత్యేక బృందం మంగళవారం ఉదయానికల్లా టన్నెల్ వద్దకు చేరుకునే అవకాశం ఉంది.

**పైనుంచి రంధ్రం చేయడానికి జీఐఎస్ నో**

ఎల్ఎస్బీసీ సొరంగాన్ని భూగర్భంలో 400 మీటర్ల దిగువన నిర్మిస్తున్నారు. దీనితో ఆ మేరకు భూఉపరితలం నుంచి సొరంగం వరకు రంధ్రం చేసి కార్మికులను బయటికి తీసుకువచ్చే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం పరిశీలన జరిపింది. కానీ సొరంగాన్ని పరిశీలించిన జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్ఐ) నిపుణుల బృందం ఈ ఆలోచనకు నో చెప్పింది. సొరంగంపై తీవ్ర ఒత్తిడి ఉందని, భూఉపరితలం నుంచి సొరంగం దాకా రంధ్రం వేసేందుకు ప్రయత్నిస్తే మరింతగా కుప్పకూలుతుందని ఐదో రెస్క్యూ బృందంతో కలిసి లోపలికి వెళ్లి వచ్చిన జీఎస్ఐ జియాలజిస్టులు తేల్చారు. మట్టి, శిథిలాల తొలగింపుపై రెస్క్యూ బృందానికి వీరు చేసే సూచనలు కీలకంగా మారనున్నాయి.

**సొరంగంలోకి రాకపోకలకే 4 గంటలు..**

గల్లంతైన కార్మికుల జాడ దొరక్కపోయినా సొరంగం లోపలి పరిస్థితులపై ఇప్పుడు స్పష్టమైన అవగాహన ఏర్పడిందని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న అధికారులు తెలిపారు. తొలుత కేవలం లోపలి పరిస్థితిని దూరం నుంచి మాత్రమే అంచనా వేయగలిగామని.. నాలుగు, ఐదో ప్రయత్నంలో సొరంగం కూలిన చోట పేరుకున్న మట్టి, శిథిలాల సమీపం వరకు రెస్క్యూ బృందాలు చేరుకోగలిగాయని వివరించారు. లోకో ట్రైన్ ద్వారా సొరంగం లోపలికి వెళ్లిరావడానికే మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతోందని వెల్లడించారు.



## ఎం,డి రహీం షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా గంధం ఊరేగింపు

హజ్రత్ గాలిబ్ షాహిద్ దర్గా ఉర్సు ఉర్దూత్సవాల్లో భాగంగా సంస్థన్ నారాయణపురం నుంచి దర్గాకు మైనార్టీ సోదరులు ప్రజా ప్రతినిధుల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి. ఎండి రహీం షరీఫ్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు గంధం దట్టీలు మోస్తూ ఉరుసుకు బయలుదేరడం ఎంతో అద్భుతంగా అంగరంగ వైభవంగా జరిగింది హజ్రత్ గాలిబ్ షాహిద్ దర్గా ఉర్సుకు చేరుకోగానే భాజా భజంత్రీలతో ఆటపాటలతో దర్గాకు చేరుకున్నారు.

## బెల్టు షాపులో మద్యం సేవించి అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి, మరొకరి పరిస్థితి విషమం

**మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ వన్ టౌన్ పోలీసులకు భార్య ఫిర్యాదు**



మిర్యాలగూడ ఫిబ్రవరి 24:-(వార్తమిర్రర్) : రాత్రి మద్యం సేవించిన మిత్రులలో రక్తపు వాంతులతో ఒకరు మృతి చెందగా మరొకరు కొన ఊపిరి తో పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అనుమానాస్పద సంఘటన మిర్యాలగూడ పట్టణంలో సోమవారం వెలుగు చూసింది. భర్త మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ భార్య ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. బాధితులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. పట్టణంలోని వినోబానగర్ కు చెందిన కోడి రెక్క సంపత్ కుమార్ (32) ప్రైవేట్ సంస్థలో ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ గా పని చేస్తుంటాడు. ఆదివారం రాత్రి అతని మిత్రులు ఆర్ఎంపీ డాక్టర్ అయిన ఎండి గౌస్ అలీ, రెడ్డి మాస్ యశ్వంత్, గురజాల బాలరాజు, పొదిళ్ల అన్వేష్ లు కలిసి ముత్తిరెడ్డికుంటలోని ఓ బెల్ట్ షాపులో మద్యం సేవించినట్టు తెలిపారు. అనంతరం కోడిరెక్క సంపత్, గౌస్ అలీలు అర్ధరాత్రి విపరీతంగా రక్తపు వాంతులు చేసుకోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు తొలుత మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి, ఆపైన మిర్యాలగూడలోని ప్రైవేట్ ఆస్పత్రిలలో చేర్పించారు. చికిత్స పొందుతూ కోడిరెక్క సంపత్ సోమవారం మృతి చెందగా, గౌస్ అలి అపోలో ఆసుపత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నాడు. కాగా సంపత్ కుమార్ మృతిపై భార్య రమ్య పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తన భర్త తాగింది కల్తీ మద్యమై ఉండవచ్చని, లేదా ఎవరైనా పథకం ప్రకారం వారిపై ఏదైనా చేసి ఉండవచ్చని అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. రమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఒన్ టౌన్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## సూటిగా కేసీఆర్ను అడుగుతున్నా మీ ఓట్లెవ్వరికని?

అప్ గ్రేడ్ చేశాం. క్రీడాకారులను ప్రోత్సహించేందుకే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని తీసుకొచ్చాం. 60 ఎకరాల్లో 600 కోట్ల కార్పస్ ఫండ్ తో నాణ్యమైన విద్య కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీసుకొచ్చాం . ఇవన్నీ విప్లవాత్మక నిర్ణయాలు . ఇవన్నీ చూసి ఆలోచించి మాకు ఓటేయండి. నిఖిత్ జరీన్, సిరాజ్ వంటివారిని ప్రోత్సహిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా..?, బీఆర్ఎస్ సీటును గుంజుకున్నామనే బీఆర్ఎస్ అక్కసు. బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందం చేసుకున్నాయి. ప్రభుత్వానికి తెల్వకుండా ఢిల్లీలో కేటీఆర్, హరీష్ రావు నిధులడుగుతున్నామని చెప్పడమేంటి..?, బీఆర్ఎస్ రైతుబంధులో ఇచ్చిన దానికంటే తాలుతప్ప పేరిట ధాన్యం కోత పెట్టి పంచుకుందెక్కువ. పదేళ్లలో నువ్వు చేసిన దుర్మార్గాలు, 12 ఏళ్ల మోడీ నిర్లక్ష్యం పక్కనబెట్టి మమ్మల్ని ఓడగొట్టాలా?, సందెట్లో సడేమియా అన్నట్టు సంజయ్ బయల్దేరిండు. మా పొన్నం తెలంగాణా కోసం కొట్లాడిండు. ఈ సంజయ్ ఏం తెచ్చిండు..? చిల్లిగవ్వ తేలే. ఏం తేలేకపోయినా పర్లేదు.. పెద్ద బీసీ మోదీ, చిన్న బీసీ సంజయ్ బీసీ లెక్కలైనా తేల్చారా కనీసం?, కేసీఆర్ లెక్కలు నమ్మి కిషన్ రెడ్డి, బండి సంజయ్ అవే చిలుకపలుకులు పలుకుతున్నారు 1979లోనే మండల్ కమిషన్ 29 ముస్లింలలోని తెగలను బీసీల్లో కలిపింది. బండికి అవగాహన లేకుంటే వారి అధికారులను కనుక్కోవాలని చెబుతున్నా. మీ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బీసీల్లో ముస్లింలను చేర్చలేదా.. మోదీ ఆ విషయాలు చెప్పలేదా..?, కిషన్ రెడ్డి, బండి సంజయ్ వి చావు తెలివితేటలు. మతం పేరిట రెచ్చగొడితే రెచ్చిపోయే సమాజం కాదు తెలంగాణా. బండి సంజయ్ ని ఓర్వలేక అధ్యక్షుడి సీటు గుంజుకుండు. బండారు దత్తాత్రేయను పక్కకు జరిపి తాను సీటెక్కిండు. నేను పీసీసీ ప్రెసిడెంట్ గా పక్కకు జరిగి ఓ బీసీ అయిన మహేష్ గౌడ్ కు సీటు అప్పజెప్పినా. మోదీ కౌగిలిలో మందకృష్ణ నలిగిపోయిండు. ఈ ఎమ్మెల్సీ సీటు పోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పోయేదేముండదు. కానీ, దీనివెనుక బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర ఉంది' అని రేవంత్ మండిపడ్డారు.

## చంద్రబాబును చూసి రేవంత్ రెడ్డి నేర్చుకోవాలి: కవిత

**మిర్చికి అధిక ధర కావాలని చంద్రబాబు ఢిల్లీలో కొట్లాడుతున్నారన్న కవిత**

**రేవంత్ రెడ్డి కూడా కనీసం**
**రూ.25 వేల మద్దతు ధర కోసం డిమాండ్ చేయాలని సూచన**

**తెలంగాణ ప్రభుత్వం 'పీపీపీ' మోడ్లో నడుస్తోందని ఎద్దేవా**

పక్క రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీకి వెళ్లి, అక్కడ కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి మిర్చికి అధిక ధరను కావాలని అడిగారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశంసించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఢిల్లీకి వెళ్లి మిర్చి రైతులకు రూ.25 వేలు కనీస మద్దతు ధర ఇవ్వాలని కేంద్రంతో కొట్లాడాలని డిమాండ్ చేశారు. కవిత ఈరోజు మహబూబాబాద్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబును చూసి రేవంత్ రెడ్డి నేర్చుకోవాలని అన్నారు. మిర్చి పంటకు ఎకరాకు లక్షల్లో ఖర్చవుతోందని ఆమె అన్నారు. మిర్చి, పసుపు రైతుల కష్టాలపై ముఖ్యమంత్రి ఆలోచన చేయాలని సూచించారు. మిర్చి రైతులకు కనీస మద్దతు ధర రాకుంటే వారు తీవ్రంగా నష్టపోతారని ఆమె అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 'పీపీపీ' మోడ్లో నడుస్తోందని ఎద్దేవా చేశారు. పీపీపీ అంటే ఫోబియా, పాలిటిక్స్, పర్సంటేజ్ అని చురక అంటించారు.




## ఈనెల 27న జరగనున్న
## వరంగల్-ఖమ్మం-నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో

**- భువనగిరి జోన్ పరిధిలో 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు**

**- మద్యం షాపులు రెస్టారెంట్లు హెూటల్ క్లబ్బులు లో మద్యం అమ్మకాలు నిలిపివేస్తూ ఆదేశాలు**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

రాచకొండ కమిషనరేట్ భువనగిరి జోన్ పరిధిలో 25 వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి 27వ తారీకు సాయంత్రం నాలుగు గంటల వరకు మద్యం షాపులు, రెస్టారెంట్లు, హెూటల్లు, క్లబ్బులు మరియు ఇతర అన్ని రకాల మద్యం అమ్మకాలను నిలిపివేస్తూ తెలంగాణ ఎక్సైజ్ చట్టం–1968, సెక్షన్ 20, ప్రకారం కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు." డ్రై డే "ఆదేశాలు అమలులో ఉన్న ఈ రెండు రోజులలో సాధారణ మద్యం షాపులతోపాటు ఇతర రకాల మద్యం అమ్మకాలకు లైసెన్సులు పొందిన వారు కూడా ఎటువంటి అమ్మకాలు లేదా సర్వ్ చేయడం జరపకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. నిబంధనలను అతిక్రమించి మద్యం అమ్మకాలు జరిపే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లే అవకాశం ఉండడం వల్ల ఎటువంటి మద్యం అమ్మకాలూ జరగకుండా అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## సందుపట్ల మల్లయ్య సాగర్
## మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

**- తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర-మాజీ అధ్యక్షులు బంగారి నరసింహసాగర్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

నల్లగొండ జిల్లా మాల్ గ్రామానికి చెందిన తెలంగాణ సగర భగీరథ ఆత్మగౌరవ భవన ట్రస్ట్ సభ్యులు సందుపట్ల రాము సగర, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి చందుపట్ల లక్ష్మణ్ సగర, తండ్రి అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర సగర సంఘం నాయకులు మాల్ గ్రామానికి చేరుకొని,సందుపట్ల మల్లయ్య సాగర్ పార్దివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, సందుపట్ల రామ్ సాగర్, లక్ష్మణ్ సాగర్ లను ఓదార్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు, అనంతరం సందుపట్ల మల్లయ్య సగర అంతిమయాత్రలో పాల్గొన్నారు, తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర,మాజీ రాష్ట్ర సంఘం అధ్యక్షులు బంగారి నర్సింహా సాగర, ఈ సందర్భంగా మాట్లాడుతూ సందుపట్ల మల్లయ్య సగర మరణించడం బాధాకరమన్నారు, కుటుంబ పెద్ద కోల్పోవడం బాధాకరమని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సాగర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దబూది సతీష్ సాగర్, రాష్ట్ర నాయకులు కల్లేట్ల మారయ్య సగర,యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మహేందర్ సగర, నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సాగర్,ప్రధాన కార్యదర్శి బలుగూరి కరుణాకర్ సాగర్, మాజీ జిల్లా అధ్యక్షులు గంట కృష్ణ సాగర్,మాజీ ప్రధాన కార్యదర్శి. ఆలేటి శివప్రసాద్ సాగర్,కోశాధికారి నేర్లకంటి దయాసాగర్,పెండెం వెంకటేష్ సాగర్,నేర్లకంటి సుధాకర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

## రాచకొండ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవాలయ
## అభివృద్ధికి ఎన్నారై మండల విశ్వనాథ్ చేయుత

### సొంత నిధులతో సిసి రోడ్డు నిర్మాణం

సంస్థాన్ నారాయణపుర్,ఫిబ్రవరి 24( వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):



యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపుర్ మండలం రాచకొండ లోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం వద్ద చౌటుప్పల్ మండలం దామెర గ్రామానికి చెందిన మండల విశ్వనాథ్– సంగీత దంపతులు ( ఎన్ఆర్ఐ ) తమ సొంత నిధులతో శివలింగం చుట్టూ 60 వేల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణం చేశారు. స్వయంభు శంభు లింగేశ్వర స్వామి భక్తుడైన విశ్వనాథ్ సంగీత దంపతులు స్వదేశానికి వచ్చిన ప్రతిసారి స్వయంభు శివలింగమును సందర్శించి పూజలు నిర్వహిస్తుంటారు. దేవాలయం అభివృద్ధికి తమ వంతు చేయూతను అందించాలని ఉద్దేశంతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఆలయ అభివృద్ధికి మరింత సహకారం అందిస్తానని విశ్వనాథ దంపతులు తెలిపారు. దేవాలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణం చేసిన విశ్వనాథ్ –సంగీత దంపతులను ఆలయ ప్రతినిధులు అభినందించారు.



## మహాశివరాత్రి ఉత్సవ ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 24.

కోరుట్ల పట్టణంలోనిభారతీయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న మహాశివరాత్రి ఉత్సవ కరపత్రిక ఆవిష్కరణ ఆలయ సంఘ ఆవరణలో సోమవారం రోజున జరిగింది. ఈ కార్యక్రమంలో కరపత్ర దాత విష్ణు ప్రియ హాస్పిటల్ అధినేత డాక్టర్ నరేష్ ఓడ్నాల, ఉపాధ్యక్షుడు సంకు అంబరీష్, ప్రధాన కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎంబేరి ఆనంద్, కోశాధికారి ఎక్కలదేవి గోపాల్, ఆలయ పూజారి శ్యామ్ సుందర్, ఏంబేరి అమర్నాథ్, సంకు మనోహర్, సిరిపురం ప్రదీప్,ఉశకోల హర్షవర్ధన్, ఏంబేరి ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాలకు లైన్స్ క్లబ్ సేవలను విస్తరించాలి



కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 24:లయన్స్ క్లబ్ సేవలను మారుమూల గ్రామాలకు విస్తరింపడం ఎంతో అవసరమని జిల్లా 320 సి డిస్టిక్ గవర్నర్ కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. భాగ్యనగర్ గ్రీన్ సిటీ లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ అఫీషియల్ విజిట్ కార్యక్రమం రాధిక చౌరస్తాలోని స్వాగత్ గ్రాండ్ లో క్లబ్బు అధ్యక్షురాలు రమాదేవి,క్లబ్బు ఫౌండర్ లయన్ మండా సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిస్టిక్ గవర్నర్ కృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సేవలను ఉపయోగమైన చోటికి విస్తరిస్తుండడం అభినందనీయమన్నారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న భాగ్యనగర్ గ్రీన్ సిటీ క్లబ్ కు తమ వంతు సహకారం అందిస్తాం అన్నారు.ఈ సందర్భంగా అమెరికాలో మెల్బోర్న్ లో జరిగిన అంతర్జాతీయ జిల్లా గవర్నర్ల సదస్సులో స్వీకరించబడిన అంతర్జాతీయ లైన్స్ క్లబ్ పిన్నులను ఉత్తమ లయన్లైన వాలోజు జ్యోతిర్మయాచారి, రమాదేవి,సాయిప్రసాద్,సాయి గౌడ్ లకు అందజేశారు. లయన్ మండా సురేష్ లాంటి సేవా తత్పరులు ఉన్నతమైన పదవిలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు తమ వంతు సహకారం అందిస్తామని గవర్నర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు విజయ్ కుమార్,రీజన్ చైర్పర్సన్ మనోజ్, జోన్ చైర్ పర్సన్ ప్రసాద్,లయన్ సుఖేందర్ రెడ్డి,రామారావు,మండా సురేష్,లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయాచారి,అధ్యక్షురాలు రమాదేవి,కార్యదర్శి సాయి ప్రసాద్,కోశాధికారి సాయి గౌడ్, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కలకొండ బిక్షపతి లయన్,కలకొండ మధుసూదనాచారి పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి లిటిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్

### మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన



కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 24:జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని,జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది.దీనిలో భాగంగాసోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయి.అనేక ఓడిదుడుకుల మధ్య వృత్తిబాధ్యతలు నిర్వహిస్తున్నారని,చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడేషన్,హెల్త్ కార్డులివ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయి. ఈనేపథ్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా కోశాధికారి బెలిదే అశోక్ మాట్లాడుతూ ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలి.సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలి. జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలని కోరారు.కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు.జిల్లా సహాయ కార్యదర్శి జి.రోజా రాణి మాట్లాడుతూ మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని, మహిళా జర్నలిస్టులకు భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అనంతరం ప్రతినిధి వర్గం మేడ్చల్ జిల్లా అదరపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పటేల్ నరసింహ యాదవ్,కుత్బుల్లాపూర్ అధ్యక్షులు గడ్డమీద అశోక్,మల్కాజ్గిరి అధ్యక్షులు పబ్బు మల్లేష్ గౌడ్, ఉప్పల్ అధ్యక్షులు గంజి కృష్ణ,కూకట్ పల్లి నాయకులు కట్టెల మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.మేడ్చల్ జిల్లా లోని అన్ని నియోజకవర్గాల నుంచి దాదాపు 120 మంది జర్నలిస్టులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శ్రీ ప్రాచీన ఉమామహేశ్వర దేవాలయంలో
## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నేటితో ప్రారంభం

నాలుగు రోజులుగా కొనసాగనున్న ప్రత్యేక శివరాత్రి బ్రహ్మోత్సవాలు

సంస్థాన్ నారాయణపుర్, ఫిబ్రవరి 24(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):

యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలోని ప్రాచీన ఉమామహేశ్వర దేవాలయంలో నేటి నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం...సోమవారం కార్యక్రమంలో మొదట అఖండ దీపారాధన, గణపతి పూజ, జెండా పూజా, భక్తి శ్రద్దలతో స్వామివారికి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు....ఈ కార్యక్రమంలో శివాలయం అధ్యక్షులు పాలకూర్ల సతీష్ గౌడ్ శ్యామల గౌరవ అధ్యక్షులు వీరమల్ల కేశవులు గుప్తా వెంకట నరసమ్మ పాలకూర్ల యాదయ్య గౌడ్ బాలమణి పాలకూర్ల గిరి గౌడ్, సురపల్లి జోహార్ పట్నం రాములు గౌడ్ సోమనబోయిన కృష్ణ కుమార్ యాదవ్ జనార్దన్ రెడ్డి రాజయ్య శ్రీశైలం వెంకటేష్ లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు...బ్రహ్మోత్సవాలకు ధన రూపేనే వస్తురూపేనా విరాళాలు ఇచ్చిన గ్రామ ప్రజలకు, వివిధ పార్టీ నాయకులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదములు...శివాలయ కమిటీ అధ్యక్షులు పాలకూర్ల సతీష్ గౌడ్సంస్థాన్ నారాయణపురం యాదాద్రి భువనగిరి జిల్లా



## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన బిజెపి నేతలు

**–మాజీ మేయర్ సొంత ఊర్లోనే అధ్వానంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల**

**–మోడల్ స్కూల్ దేవుడెరుగు... ఉన్న స్కూల్ లను పట్టించుకోండి – రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( ధనుంజయ్ నేత ) ..ఫిబ్రవరి :24 ..

బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్–1 బిజెపి అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి సోమవారం కార్పొరేషన్ లోని బడంగ్ పెట్ మరియు బాలాపూర్ ప్రభుత్వ పాఠశాలలను బిజెపి నేతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు పాఠశాలలో నిర్మాణం అవుతుందని మన పెద్దలు చెప్తుంటారు.పాఠశాలలో మంచి విద్యను అందిస్తే భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని దేశ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తారనేది ఒక ఒక నమ్మకమని కానీ ఇక్కడ ప్రభుత్వ బడుల్లో సరైన మౌలిక వసతులు కూడా లేక విద్యార్థులు చదువుకోవాలంటేనే భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని సరైన బాత్రూం వసతులు లేక విద్యార్థులు బడి అంటేనే భయపడుతున్నారని ఇంతటి దుర్భర పరిస్థితిలో బాలాపూర్ ప్రభుత్వ పాఠశాల ఉందని ఇది మాజీ మేయర్ సొంత ఊర్లో ఉన్న ఇప్పటికి పట్టించుకోకపోవడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే టీచర్ల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హెడ్మాస్టర్ సైతం తన ఆవేదనను వ్యక్తం చేశారని అన్నారు. వెంటనే బాలాపూర్ ప్రభుత్వ పాఠశాల సమస్యలను ప్రభుత్వం పట్టించుకుని ఆ యొక్క విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, మాజీ కార్పొరేటర్ గౌర రమాదేవి శ్రీనివాస్, రేసు నరసింహారెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, రావుల మల్లేష్, జగదీశ్వర్ రాజు, మోర మహేందర్, లాలా సందీప్, కుంటి భాస్కర్, క్యారగారి అరవింద్, స్వీకృత్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, గడ్డం మధుతేజ పాల్గొన్నారు



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వార్త మిర్రర్ మల్యాల ప్రతినిధి (ఫిబ్రవరి 24): జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్తవాడలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2008–2009 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అప్పటి ప్రధానోపాధ్యాయులు రాజమౌళి, ఉపాధ్యాయులు రాములు,రాజేశ్వర్, భూమయ్య, జయసింహరావు, రాజశేఖర్ మరియు వెంకట్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు జీవితంలో విలువలను పాటిస్తూ, సామాజిక స్పృహ కలిగి ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. తదనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు..





## మృతి చెందిన ఇరువురు
## కుటుంబాలకు ఆర్థిక సహాయాన్నిఅందించిన

### సామాజికవేత్త బిఆర్ఎస్ నేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)భువనగిరి మండలం సురేపల్లి గ్రామ వాస్తవ్యులు కొడెం భాస్కర్ గుండెపోటు తో మరణించిన మరియు పచ్చర్ల బోడు తండా వాస్తవ్యులు గుగులోత్ శ్రీను అకాల మరణం చెందడం తెలుసుకున్న సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించి. ఇరువురి కుటుంబాలకు ఒక్క కుటుంబానికి 5000/వేల రూపాల ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ కేషవపట్నం రమేష్,బత్క అశోక్ యాదవ్, మాజీ సర్పంచ్ లు రెడ్డి నాయక్, భగవాన్, కోనూరు ఆంజనేయులు, బొడ్డు మైసయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చందర్ గోలియ, కొండూరు సత్యనారాయణ గౌడ్, కాసుల శంకరయ్య ,పెంటయ్య,శశి కుమార్,రామలక్మయ్యా, కంది శంకర్ , నరేష్, వెంకటేష్ ,లింగం శివాలాల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు



## దేవాలయానికి సౌండ్ సిస్టంను డొనేట్ చేసిన ధరణి రాక్ డ్రిల్స్

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 24:కమలానగర్ శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి ఆలయానికి ధరణి రాక్ డ్రిల్స్ కంపెనీ ప్రొప్రైటర్ పోలేపల్లి కొండల్ రావు, కుమారుడు పోలేపల్లి వినయ్ చౌదరి,సౌండ్ సిస్టం ను డొనేట్ చేశారు.మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పెద్ది నాగరాజు కు సౌండ్ సిస్టంను అందజేశారు.ప్రధాన అర్చకులు సురేష్ శర్మ పంతులు కొండల్ రావుకు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడు ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆశీర్వదించారు.అడిగిన వెంటనే సౌండ్ సిస్టంను డొనేట్ చేసిన కొండల్ రావుకి పెద్ది నాగరాజు స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మురళి పంతులు శంకర్ పంతులు,దిలీప్ శర్మ,శివ పంతులు ఆలయ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించిన..గూగులోతు కిషన్,భూక్యా వీరన్న.

### గ్రానైట్ బండల దాత వేంకటేశ్వర రావు కి కృతజ్ఞతలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :ఏబీ తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి బోటికాడి తండా,ఉట్టి తండా, ఆక్యా తండాల పరిధిలో ఉన్నా దుర్గమ్మ ఆలయ అభివృద్ధి పనుల్లో బాగంగా గ్రానైట్ బండల దాత వేంకటేశ్వర రావు కి మూడు తండాల తరుపున కృత్షతలు తెలియజేశారు ఈ సందర్భంగా కాబోయే సర్పంచ్ గూగులోతు కిషన్,భుక్య శ్రీనివాస్ తండ్రి హాట్యా, భూక్యా వీరన్న తండ్రి బాల్య ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగింది. కావున మూడు తండాల వసూలు ఆలయ అభివృద్ధి కి సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్యా ధర్మ,రమేష్,చిన్నా,శ్రీను,ఈరు, చింటు, వినోద్, వినోద్ తండా వసూలు పాల్గొన్నారు.




## జగదీశ్వర్ గౌడ్ కి అభినందనలు తెల్పిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ప్రజా నాయకుడు నిత్యం ప్రజల్లో ఉంటూ తనను నమ్మిన వారికి నేను ఉండా అంటూ భరోసా ఇస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నిత్యం ప్రజల కి పార్టీ నాయకులు, కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తూ నాయకుడంటే జగదీష్ గౌడ్అ ని ప్రజలు, అభిమానులు అనుకుంటున్నారు శేర్లింగంపల్లి అభివృద్ధి చెందాలంటే రానున్న రోజుల్లో సోదరులు జగదీశ్వర్ గౌడ్ ను ఎమ్మెల్యేగా చూడాలని శేర్లింగంపల్లి ప్రజల మనసుల్లో ప్రగాఢ మైన కోరిక వి.జగదీశ్వర్ గౌడ్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ ని శాలువా కప్పి గజమాలతో సత్కరించారు శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్నేపల్లి సాంబశివరావు, ఈదర శ్రీకాంత్ ,కృష్ణ గౌడ్ దొడ్ల సాంబశివరావు ,సరస్వతి ,మాధవి, రెడ్డి బాబు ఇస్మాయిల్, లింగమనేని సాంబశివరావు తదితరులు అభినందనలు తెలిపారు.



## అప్ టౌన్ స్కిన్ అండ్ డెంటల్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమం లోకార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి లోని నల్లగండ్ల హుడా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన " అప్ టౌన్ స్కిన్ అండ్ డెంటల్ క్లినిక్ ను ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, వైరా ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్ తో, ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్ ల తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిధులను ఘనంగా ఆహ్వానించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ..డెంటల్ కు సంబంధించిన మెరుగైన వసతులతో క్లినిక్ ను తీర్చిదిద్దారని, క్లినిక్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. పేషెంట్ లకు మెరుగైన వైద్యం అందించి వారి మన్ననలు పొందాలని, ఇలాంటి డెంటల్ కేర్ మరిన్ని బ్రాంచ్ లుగా ప్రారంభించాలని ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో రాంచందర్, జనార్ధన్ రెడ్డి, డిసీసీ ప్రెసిడెంట్ దుర్గా ప్రసాద్, కర్ణాకర్ గౌడ్, విజయందర్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, లక్ష్మా రెడ్డి, సురేష్ మరియు నిర్వాహకులు వారి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ లో ఎక్కడి కక్కడ పడక వేసిన పారిశుధ్యం, పట్టించుకోని అధికారులు

### వ్యర్థ పదార్థాలు, చెత్తా చెదరంతో నిండిన రోడ్లు, తీవ్ర అవస్థలకు గురవుతున్న కాలనీ ప్రజలు

### పరిసర కాలనీ లను పర్యవేక్షించిన బిఆర్ఎస్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి



ఎల్బీనగర్ 24 ఫిబ్రవరి :బి ఏన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పారిశుధ్యం పూర్తిగా పడక వేసిందని, కాలనీలలో ఎక్కడ వ్యర్థాలు దర్శన మిస్తున్నాయని బి ఏన్ రెడ్డి నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పరిసర ప్రాంతాలకు చెందిన కాలనీ సంక్షేమ సంఘం నాయకుల ఫిర్యాదు మేరకు సోమవారం నాడు అరవింద్ రెడ్డి కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.డివిజన్ లోని మారుతీనగర్ మెయిన్ రోడ్డులో పారిశుధ్య వ్యర్థాలు పేరుక పోయి దుర్వాసనతో పరిసర కాలనీ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, దాదాపు 20 కాలనీ లకు చెందిన ప్రజలు ఈ దారి గుండా ప్రయాణిస్తారని అరవింద్ రెడ్డి వివరించారు. కాలనీ వాసులు ఎన్ని సార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించు కోవడం లేదని కాలనీ వాసులు పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ముందు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం మరియు అధికారులు ఇకనైనా నిద్రమత్తు వీడి ప్రజల ఆరోగ్యం పట్ల మరియు కాలనీలలో పారిశుధ్యం పై దృష్టి సారించాలని, రెండు రోజుల్లో మారుతినగర్ లో పెరుక పోయినా వ్యర్థాలను తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాలనీ వాసులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని జోనల్ కమీషనర్, డిప్యూటీ కమీషనర్, మరియు ఏ ఎం హెచ్ ఓ ని కటికిరెడ్డి అరవింద్ రెడ్డిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమారుతినగర్ కాలనీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, స్నేహమైనగర్ కాలనీ అధ్యక్షులు రామాంజనేయులు, వైదేహినగర్ నార్త్ కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు, సిబిఐ కాలనీ అధ్యక్షులు మువ్వా సతీష్ చౌదరి, రషీద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత



అచ్చంపేట ఫిబ్రవరి 24 వార్త మిర్రర్ ::

పదవ తరగతిలో విద్యా లక్ష్యాలు అనేవి మీ విద్యా ప్రయాణానికి మార్గనిర్దేశం చేయడానికి దోహదపడతాయని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో 107 మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ పదవ తరగతి ప్రతి విద్యార్థి దశలో మొదటి మెట్టు అని జీవిత ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు పదవ తరగతి మరింత దోహదపడుతుందని వారన్నారు.విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలు అవి ఒక నిర్దిష్ట గ్రేడ్ సాధించడం నుండి వారి అధ్యయన అలవాట్లను మెరుగుపరచడం లేదా కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లో మరింత ముందుకు తీసుకెళ్తాయని వారన్నారు. విద్యార్థులు వారి లక్ష్యాలపై దృష్టి కేంద్రీకరించి, ప్రేరేపించేలా చేస్తాయి అని విద్యా ప్రయాణంలోని సవాళ్లను పదవ తరగతి విద్య సహాయపడతాయి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల విద్యాధికారి బషీర్ అహ్మద్రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ రాష్ట్ర కార్యదర్శి పగిడి మర్రి యాదగిరి రాష్ట్ర కోశాధికారి జి.ఆనంద్టీఎస్ యూటిఎఫ్ ఉప్పునుంతల మండల అధ్యక్షులు మీసాల మల్లికార్జున్ పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం కొండయ్య,సీనియర్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర శర్మ,శంకరయ్య,,శేఖర్,యాదవ్,రమేష్,ధరమ్ సింగ్, రామ చంద్రయ్య,శివకుమార్,సురేష్,రాజా,శ్రావణ్ కుమార్,కవితా రాణి, శశికళ, సుజాత, షమీనా,మహేశ్వరి విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు సీసీ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### సిపిఐ దేవరకొండ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి:



దేవరకొండ ఫిబ్రవరి 24 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా రైతులు ఈ ఏడాది కందులను పండించి మార్కెట్ కేంద్రాలలోని సీసీ కి అందించ డానికి సిద్ధంగా ఉన్నప్పటికీ వ్యవసాయ మార్కెట్ అధికారులు సీసీ కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని సిపిఐ దేవరకొండ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి అన్నారు సోమవారం నాడు స్థానిక పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కందులను పండించి ఇళ్లలో నిల్వ ఉంచినారని వెంటనే సీసీ కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు నియోజకవర్గ వ్యాప్తంగా పండించిన కందులను సిసి కేంద్రాలకు తీసుకురావడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. మార్కెటింగ్ వ్యవసాయ శాఖ గత సంవత్సరం మల్లెపల్లి లో ఏర్పాటు చేసిందని ఇప్పటివరకు కందులు పండించిన రైతులు సీసీ కేంద్రాల కోసం ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. వెంటనే సీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని.రాష్ట్ర ప్రభుత్వం సన్నాళ్లు పండిస్తే బోనస్ గా 500 రూపాయలు ఇస్తామని స్వయంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో తెలంగాణ వ్యాప్తం గా రైతులు సన్న వడ్లను పండించి రెండు మూడు నెలలు కావస్తున్న మార్కెట్ యార్డులలో పండించిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసినప్పటికీ రైతుల ఖాతాల్లో జమ కాలేదని . ప్రభుత్వం ఇచ్చిన మాటను రైతులకు నిలబెట్టుకోవాలని ఆయన తెలిపారు. వానకాలం పంట కింద పండించిన వరి ధాన్యానికి దిక్కు లేకుండా పోయిందని తెలిపారు . రైతులు అప్పుల ఊగులోకి పోయే పరిస్థితి ఏర్పడుతుందని వెంటనే ప్రభుత్వం సన్నాలు పండించిన వడ్లకు రసీదులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ప్రభుత్వం వెంటనే రైతు ఖాతాల్లో సన్నాల డబ్బులు జమ చేయాలని, మిర్చి పంటకు,పల్లి పంటకు మద్దతు ధర చెల్లించాలి ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని అయన తెలిపారు.ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, వలమల్ల ఆంజనేయులు, కౌన్సిల్ సభ్యులు కాటం గోవర్ధన్ తదితరులు వున్నారు.

## ఎస్ ఎల్ బి సి టన్నెల్ లో ఘటన స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

### 8మంది బాధితులను క్షేమంగా రక్షించేందుకు శాయశక్తులా కృషిచేస్తున్నాం

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ ఫిబ్రవరి 24 వార్త మిర్రర్ :నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్ బిసి) టన్నెల్లో జరిగిన ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాజి మంత్రి కుందూరు జానారెడ్డి,సహచర సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ ఉన్నతాధికారులతో కలిసి పర్యవేక్షించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యేబాలు నాయక్ మాట్లాడుతూ 8 మంది బాధితులను క్షేమంగా రక్షించేందుకు శాయశక్తులా కృషిచేస్తున్నామని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు.130 మంది ఎన్ డిఆర్ఎఫ్ సిబ్బంది, 120 మంది ఎస్ డిఆర్ఎఫ్, 24 మంది ఆర్మీ, , 24 మంది సింగరేణి రెస్క్యూ టీమ్,24 మంది హైడ్రా సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఎస్ఎల్బీసీ కూలిన ఘటనలో ఎన్డీఆర్ఎఫ్ బృందంతో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ టన్నెల్ లోకి వెళ్లారు.ఎస్ఎల్బీసీ ప్రమాదం విషయంలో మానవ తప్పిదం కానీ, ప్రభుత్వ నిర్లక్ష్యం కాని లేదని ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ అన్నారు. ఆకస్మాత్తుగా సొరంగంలో మట్టి, నీరు చేరడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని, ఘటనాస్థలంలో కూలిన మట్టి, నీటితో సహాయ చర్యలకు ఆటంకం కలుగుతోందని తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్, డిజాస్టర్ మెనేజ్మెంట్ సైనిక బృందాల ఆధ్వర్యంలో ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే బాలు నాయక్ వివరించారు. అడ్డంకులు అధిగమించి ఘటనాస్థలానికి చేరుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని... నీరు, మట్టి, బురద తోడేవరకు చిక్కుకున్న వారిని బయటకు తీయలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్, బీజేపీ తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు.ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైందని,సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని వెల్లడించారు.మాజీ మంత్రి కుందూరుజానారెడ్డి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సహచర సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నామని, ఘటన జరిగిన నుండి క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షిస్తున్నామని వివరించారు.ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు నిర్మాణ పనులు 2007లో ప్రారంభ మయ్యాయని, అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 10 మీటర్ల సొరంగం పనులు కూడా చేయలేకపోయిందని ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ గారు విమర్శించారు.సాగునీటి ప్రాజెక్ట్ పేరుతో లక్షల కోట్లు అప్పులు తీసుకువచ్చి,వాటిని పూర్తి చేయలేదని మండిపడ్డారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్ఎల్బీసీ పనులను పూర్తి చేసే పనిలో నిమగ్నమైందని, అనుకోకుండా ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఆర్ బి శాఖ మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సహచర ఎమ్మెల్యేకుందూరు జైవీర్ రెడ్డిఅచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎన్డీఆర్ఎఫ్, డిజాస్టర్ మెనేజ్మెంట్ సైనిక బృందం వారు, ఉన్నతాధికారులు,నియోజక వర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## టూ వీలర్స్ మెకానిక్, ఆటోమొబైల్స్ అసోసియేషన్ కార్యాలయం కేటాయింపుకు కృషి

### ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హామీ

### ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి స్వాగతం పలికి బొకెను అందజేసిన అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ దంటిక నరసింహ యాదవ్



ఎల్బీనగర్,24 ఫిబ్రవరి: వనస్థలిపురం టు వీలర్ మెకానిక్ మరియు ఆటోమొబైల్ అసోసియేషన్ వారి ఆత్మీయ సమావేశం చింతలకుంట లోని ఒక ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కోసం కొంత స్థలం కేటాయించలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కోరారు.ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీ యొక్క సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీకు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ దంటిక నరసింహ యాదవ్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి స్వాగతం పలుకుతూ పూల బోకెను అందజేసి ముఖ్య అతిధులకు బ్యాడ్జిలను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, అసోసియేషన్ సభ్యులు అరవింద్ రెడ్డి, మెయిన్, నరేందర్ రెడ్డి,ప్ర సాద్, దామోదర్ గౌడ్, అజయ్, షేక్ షరీఫ్,హెచ్.బి.సీ.ఎల్.కంపెనీ సభ్యులు సురేష్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా ఏర్పాటు చేసిన పరంపర స్వీట్ షాప్ ను ప్రారంభించిన పీ.ఏ.సీ. చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పరంపర స్వీట్ షాప్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వెంగల్ రావు, నీలం రవీందర్ ముదిరాజ్ పరంపర స్వీట్ షాప్ అధినేత సుప్రజ ప్రవీణ్ , నాయకులు మిరియాల రాఘవరావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి-నార్కట్ పల్లి రహదారిపై నిత్యం రోడ్డు ప్రమాదాలు, గుర్తుతెలియని లారీ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి



మిర్యాలగూడ,ఫిబ్రవరి 24:- (వార్త మిర్రర్) దామరచర్ల మండలంలోని వాడపల్లి శివారు హర్యానా దాబా వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని లారీ ఢీకొనడంతో శంకరశెట్టి వెంకట చంద్రశేఖరరావు (38 ) మరణించారు . పోలీసులు, స్థానికుల వివరాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శ్రీనగర్ చెందిన లారీ డ్రైవర్ గా పనిచేస్తున్న మృతుడు చంద్రశేఖరరావు తన మోటార్ సైకిల్ పై ఇంటి నుండి దామరచర్ల మండల కేంద్రం వైపు వస్తుండగా, ఆంధ్రప్రదేశ్ నుండి మిర్యాలగూడ వైపు వస్తున్న గుర్తుతెలియని కంటైనర్ లారీ అతివేగంగా, అజాగ్రత్తగా వస్తూ చంద్రశేఖర్ బైకును వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో కిందపడిపోగా అతనిపైనుండి లారీ వెళ్లడంతో తీవ్ర గాయాలతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న వాడపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ పి.హరినాథ్ తెలిపారు.



## స.హ.చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

అచ్చంపేట ఫిబ్రవరి 24 వార్త మిర్రర్ :పదవ తరగతిలో విద్యా లక్ష్యాలు అనేవి మీ విద్యా ప్రయాణానికి మార్గనిర్దేశం చేయడానికి దోహదపడతాయని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజక వర్గం లోని లింగాల, బల్మూర్, అచ్చంపేట, ఉప్పునూంతల ల మండలాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ పదవ తరగతి ప్రతి విద్యార్థి దశలో మొదటి మెట్టు అని జీవిత ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు పదవ తరగతి మరింత దోహదపడుతుందని వారన్నారు.విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలు అవి ఒక నిర్దిష్ట గ్రేడ్ సాధించడం నుండి వారి అధ్యయన అలవాట్లను మెరుగుపరచడం లేదా కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లో మరింత ముందుకు తీసుకెళ్తాయని వారన్నారు. విద్యార్థులు వారి లక్ష్యాలపై దృష్టి కేంద్రీకరించి, ప్రేరేపించేలా చేస్తాయి అని విద్యా ప్రయాణంలోని సవాళ్లను పదవ తరగతి విద్య సహాయపడతాయి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ రాష్ట్ర కార్యదర్శి పగిడి మర్రి యాదగిరి రాష్ట్ర కోశాధికారి జి.ఆనంద్టీఎస్ యూటిఎఫ్ ఉప్పునుంతల మండల అధ్యక్షులు మీసాల మల్లికార్జున్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. అర్జునయ్య, జాఫర్, బషీర్ విజయలక్ష్మి సాజీద్ ప్రవీణ్ విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.





## మహా పూర్ణ లో పవిత్ర గంగా స్నానం చేసిన గౌడ సంఘం నాయకులు

**- తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్, ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్**

వార్త మిర్రర్ ప్రతినిధి నెట్వర్క్ ఇన్చార్జి (గణేష్ సాగర్)ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో పూర్ణకుంభమేళా పవిత్ర స్నానం చేసి, ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి, గౌడ సామాజిక వర్గం బలోపేతం కావాలని, ప్రతి గీత కార్మికుడు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రత్యేక పూజలు చేసిన, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు, పల్లె లక్ష్మణరావు గౌడ్, ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పుణ్యక్షేత్రంలో మేము చేసిన ప్రత్యేక పూజలు, గౌడ సామాజిక వర్గానికి, గీత కార్మికులకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని, గౌడ సామాజిక వర్గం, రాజకీయంగా ఎదగాలని ఈ పుణ్యక్షేత్ర నదిలో మునిగి మా కోరికలు నెరవేరాలని కోరుకున్నామని తెలిపారు.

# నల్గొండ ఆర్టీసీ రివిజన్ పరిధిలో 136 ఎలక్ట్రానిక్ బస్సులు, నల్లగొండ, సూర్యాపేటలో రీఛార్జ్ స్టేషన్



మిర్యాలగూడ, ఫిబ్రవరి 24:-( వార్త మిర్రర్)త్వరలోనే నల్గొండ రీజియన్ పరిధిలో 136 ఈ - బస్సులు ( ఎలక్ట్రికల్ బస్సులు) నడుస్తాయని నల్లగొండ రీజినల్ మేనేజర్ కె.జానిరెడ్డి తెలిపారు. సోమవారం మిర్యాలగూడ డిపోలో పవర్ డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందికి నిర్వహించిన శిక్షణ, అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ రీజియన్ కు 72 ఈ - బస్సులు సూర్యాపేట జిల్లాకు 64 ఈ - బస్సులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. నల్గొండ, సూర్యాపేటలో ఆర్టీసీ పరిధిలోని ఎలక్ట్రికల్ బస్సు ఛార్జింగ్ స్టేషన్లు ప్రారంభించిన వెంటనే నల్గొండ, సూర్యాపేట జిల్లా కేంద్రల నుంచి వివిధ ప్రాంతాలకు ఈ - బస్సులు నడపనున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం ఆర్టీసీ సిబ్బంది, కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 13 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేస్తున్నామని ఆయన వివరించారు. డ్రైవర్ కండక్టర్లకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి ఆరోగ్యం సంబంధించిన రిపోర్టు తెలుసుకొని మెడిసిన్ అందజేస్తారన్నారు. నల్గొండ రీజియన్ పరిధిలోనీ 7 డిపోలలో 1,750 మంది డ్రైవర్ కండక్టర్లు గ్యారేజ్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. కోదాడ ఆర్టీసీ డిపో నుండి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మట్టంపల్లి, మెల్లచరువు తదితర పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని అదేవిధంగా మిర్యాలగూడ డిపో నుంచి వాడపల్లి, సోమారం సోమప్ప దేవాలయాలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు తెలిపారు.ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఆర్టీసీ సంస్థ లక్ష్యమని అన్నారు. సోమవారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపో పరిధిలో పవర్ డ్రైవర్ కండక్టర్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణ తరగతులలో ఆయన హాజరై ప్రయాణికులతో ఎలా మెలగాలి తదితర అంశాలపై అవగాహన కల్పించామని తెలిపారు. ప్రయాణికులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతో



పాటు ఆర్టీసీ సంస్థను అభివృద్ధి దిశలో ముందు తీసుకెళ్లేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఆర్టీసీ సిబ్బంది కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 13 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేస్తున్నామన్నారు. డ్రైవర్లు, కండక్టర్లకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి ఆరోగ్యం సంబంధించిన రిపోర్టు తెలుసుకొని మెడిసిన్ అందజేస్తారని ఆయన తెలిపారు. నల్గొండ రీజియన్ పరిధిలో 7 డిపోలలో 1750 మంది డ్రైవర్ కండక్టర్లు గ్యారేజ్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. కోదాడ ఆర్టీసీ డిపో నుండి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మట్టంపల్లి తదితర పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని అదేవిధంగా మిర్యాలగూడ డిపో నుంచి వాడపల్లి క్షేత్రశాల సోమప్ప దేవాలయాలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆయన వివరించారు. సమావేశంలో మిర్యాలగూడ డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ భారతిబాయి ఉన్నారు.

# అంతరాష్ట్ర దొంగ దంపతుల అరెస్ట్, తాళం వేసిన ఇళ్లలో దోపిడి

### 97.9 గ్రాముల బంగారం, సెల్ ఫోన్ స్వాధీనం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 24:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్ కు చెందిన అంతర్రాష్ట్ర దొంగలు దంపతులు వేముల కోటేష్, మాతంగి కృష్ణవేణి లను అరెస్టు చేసి కాలం వారి వద్ద నుండి 97.9 గ్రాముల బంగారం, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున, రూరల్ సీఐ కె.వీరబాబులు తెలిపారు. సోమవారం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. 2010 నుండి మిర్యాలగూడ పట్టణానికి చెందిన కోటేష్, కృష్ణవేణి దంపతులు దొంగతనాలు చేయడం ప్రారంభించారని, పగలంతా రెక్కీ నిర్వహించి రాత్రి సమయంలో ఇళ్లలో దొంగతనాలు చేయడం అలవాటుగా మారిందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని వివిధ పోలీస్ స్టేషన్లో నిందితులపై 37 కేసులు నమోదైనట్లు తెలిపారు. 2024 మార్చి నెలలో వీరిని పలు కేసుల్లో కోర్టులో హాజరు పరచగా జ్యుడీషియల్ కస్టడీకి పోయి జులై నెలలో బయటికి వచ్చిన వీరు వివిధ ప్రాంతాలలో కూలి పనులు చేస్తూ బస్సుల్లో రైళ్లలో తిరుగుతూ పలుచోట్ల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. సోమవారం పట్టణంలో దొంగతనం చేసేందుకు వచ్చారని, పోలీస్ పెట్రోలింగ్ వాహనాన్ని చూసి పారిపోతుండగా పట్టుకుని విచారణ చేయగా నేరం ఒప్పుకున్నారని అనంతరం అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి బంగారాన్ని సెల్ ఫోను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచిననట్టు తెలిపారు. కేసును చేదించిన మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున, రూరల్ సీఐ కె.వీరబాబు, ఎస్ఐ బి.రాంబాబు, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పిసిలు రామకృష్ణ, ఎండి.అక్బర్ లను మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. మిర్యాలగూడ, ఫిబ్రవరి 24:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్ కు చెందిన అంతర్రాష్ట్ర దొంగలు దంపతులు వేముల కోటేష్, మాతంగి కృష్ణవేణి లను అరెస్టు చేసి కాలం వారి వద్ద నుండి 97.9 గ్రాముల బంగారం, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున, రూరల్ సీఐ కె.వీరబాబులు తెలిపారు. సోమవారం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల



సమావేశంలో నిందితులను హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. 2010 నుండి మిర్యాలగూడ పట్టణానికి చెందిన కోటేష్, కృష్ణవేణి దంపతులు దొంగతనాలు చేయడం ప్రారంభించారని, పగలంతా రెక్కీ నిర్వహించి రాత్రి సమయంలో ఇళ్లలో దొంగతనాలు చేయడం అలవాటుగా మారిందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని వివిధ పోలీస్ స్టేషన్లో నిందితులపై 37 కేసులు నమోదైనట్లు తెలిపారు. 2024 మార్చి నెలలో వీరిని పలు కేసుల్లో కోర్టులో హాజరు పరచగా జ్యుడీషియల్ కస్టడీకి పోయి జులై నెలలో బయటికి వచ్చిన వీరు వివిధ ప్రాంతాలలో కూలి పనులు చేస్తూ బస్సుల్లో రైళ్లలో తిరుగుతూ పలుచోట్ల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. సోమవారం పట్టణంలో దొంగతనం చేసేందుకు వచ్చారని, పోలీస్ పెట్రోలింగ్ వాహనాన్ని చూసి పారిపోతుండగా పట్టుకుని విచారణ చేయగా నేరం ఒప్పుకున్నారని అనంతరం అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి బంగారాన్ని సెల్ ఫోను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచిననట్టు తెలిపారు. కేసును చేదించిన మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున, రూరల్ సీఐ కె.వీరబాబు, ఎస్ఐ బి.రాంబాబు, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పిసిలు రామకృష్ణ, ఎండి.అక్బర్ లను మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**- మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 24

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నాడని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం పట్టణ కేంద్రంలోని పిబి గార్డెన్స్ లో ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దశాబ్ద కాలం పాటు ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణలో ఆనాటి ఉద్యమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలే కాకుండా, ఇవ్వని హామీలను కూడా నెరవేర్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులకు,వృద్ధులకు,వికలాంగులకు,కార్మికులకు, ఉద్యోగస్తులకు ప్రతి ఒక్క వర్గానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి, నేరుగా ప్రజలకు అందే విధంగా అన్ని సామాజిక వర్గాలకు అందించిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు . ముఖ్యంగా రైతులకు ఆనాడు 24 గంటల నాణ్యమైన కరెంటు రైతు బంధు,రైతు బీమా ముఖ్యంగా ఒకవేళ ఎవరైనా రైతు ప్రమాదవశాత్తు మరణిస్తే అతని కుటుంబం రోడ్డున పడవద్దని ఆలోచించి అతని దశదినకర్మ కాకముందే ఆ ఇంటికి 5 లక్షల రూపాయలను నేరుగా అందజేసిన చరిత్రను ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇంట్లో ఆడపిల్లకు పెళ్లి చేస్తే 1,00116/- రూపాయలను, ఆడపిల్లల కాన్పుకు కెసిఆర్ కిట్టుతో పాటు నగదును అందజేశారని తెలిపారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన పేరుతో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నాడన్నాడని అన్నారు.ముఖ్యంగా తెలంగాణలో రైతులకు కావాల్సింది సాగునీరని,దానికోసం మునుగోడు నియోజకవర్గంలో రెండు ప్రాజెక్టులను మంజూరు చేసి,పనులు కూడా ప్రారంభించామని తెలియజేశారు. అదేవిధంగా ఈ మునుగోడు నియోజకవర్గ ప్రజలు ఫ్లోరోసిస్ తో బాధపడుతున్న సమయంలో ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లు అందించి,దానికి గుర్తుగా చౌటుప్పల్ నడిబొడ్డున పైలాన్ పార్కును కూడా



ఏర్పాటు చేసి ఫ్లోరోసిస్ ను తరిమిన అపర భగీరథుడని కేసిఆర్ ను కొనియాడారు.కృష్ణా జలాలలో మన తెలంగాణ రాష్ట్ర వాటా ఎంత అయితే ఉందో అంతా ఆనాడు మనం తీసుకోగలిగినామని, కేంద్రం ప్రభుత్వం ఎన్ని కక్ష సాధింపు చర్యలు చేసినా కెసిఆర్ నాయకత్వంలో మన వాటా మనం తీసుకుని సాగు,త్రాగునీటి అవసరాలు తీర్చుకున్నామని తెలియజేశారు.కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డ్(కెఆర్ఎంబి)ను కేంద్ర ప్రభుత్వం వాళ్లకు అప్పగించమంటే కేసీఆర్ అప్ప చెప్పకుండా మన కంట్రోల్ నే ఉంచుకొని మనకు అవసరమైనప్పుడు మన వాటాను మనం తీసుకొని వాడుకున్నామని తెలియజేశారు.కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పాలన వచ్చిన తర్వాత ఈ కృష్ణ నది నీటిలో మన వాటా ఎంత అయితే ఉందో ఆ వాటాను మనం తీసుకోక ముందే ఆంధ్ర పాలకులు ఎవరైతే ఉన్నారో వాళ్ల వాటా కంటే అదనంగా నీళ్లను తీసుకుపోన్నారని.కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు కు ఎన్నిసార్లు విన్న వించినా కూడా పట్టించుకోలేదని,ఈ తెలంగాణ ప్రాంత ప్రజలకు రావలసిన వాటాలో నీటిని ఆంధ్ర పాలకులు వారి ప్రాంతానికి దోచుకెళ్తూ ఉంటే మన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్టుగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు.ముఖ్యంగా నల్లగొండ జిల్లాకు ఇద్దరు మంత్రులు ఉండి కూడా ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉండిపోయి వెన్నుముక లేని నాయకులుగా మిగిలిపోయారన్నారు.నల్లగొండ జిల్లాను ఎండపెట్టి ఈ మంత్రులు, నాయకులు ఆంధ్ర ప్రాంత నాయకులకు కృష్ణానది నీటిని దోచి పెడుతున్నారని దుయ్యబట్టారు.ఈ తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్ర నేతల పెత్తనం సాగుతుందని,దానికి నిదర్శనమే తెలంగాణ ప్రభుత్వంలో సలహాదారులుగా 12 మంది ఉంటే అందులో 8 మంది ఆంధ్ర ప్రాంత వారే ఉన్నారని అందులో ముఖ్యంగా చంద్రబాబు సలహా మేరకే వీరిని నియమించారని తెలిపారు.మొత్తంగా తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం అందరికీ అర్థమయిపోయిందని దీనిపై పోరాటాలకు సిద్ధం కావలసిందిగా తెలంగాణ ప్రజలను మరోసారి కోరుతున్నామన్నారు.ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నట్లే ఎన్ని అవాంతరాలు ఎదురైనా కూడా తెలంగాణ రాష్ట్ర నీళ్లను కాపాడుకొని ఈ ప్రాంత ప్రజలకు అండగా ఉందామన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి ప్రజల అవసరాల కొరకై పోరాడుతామని, బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తుందని తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ ఘనంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన వెంకటేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మున్సిపల్ యూత్ అధ్యక్షుడు తూర్పునూరి నరసింహ గౌడ్, నాయకులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,తాడూరి పరమేష్, ఢిల్లీ మాధవరెడ్డి, ఢిల్లీ శంకర్ రెడ్డి, ఆల్మాస్ పేట కిష్టయ్య, సుర్కంటి రాంరెడ్డి, దయాకర చారి, చిన్నం బాలరాజు, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, కానుగు బాలరాజు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.